ప్రజాశక్తి

ఆదివారం 9 ఫిబ్రవరి 2024

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





గడప గడపకు.. 'కోటంరెడ్డి'..

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలో శనివారం 28వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దొంతాలి గ్రామంలో ప్రారంభమైంది.దొంతాలి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కి గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రశ్నించి తెలుసుకున్నారు. అదే సమయంలో వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కార్యక్రమాన్ని తాను ప్రారంభించామన్నారు. ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామన్నారు.



యుద్ధం కాదు..దండయాత్ర ..!

నెల్లూరును జ్వరం వదలడం లేదు.. జనంపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి. జిల్లా వ్యాపితంగా డెంగీ, చికున్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో జనం కొన్ని నెలలుగా సతమతం అవుతున్నారు. ఏడాదికి ఒకటో, రెండు నెలలు మాత్రమే కనిపించే జ్వరాలు ఇప్పుడు నెలల తరబడి ఉండడంతో జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలకు కుటుంబాలు మంచం పడుతున్నాయి. కూలీ పనులు లేకపోగా, అప్పులుచేసి మరీ ఆస్పత్రుల చుట్టూ తిరుగు తున్నారు. కొన్ని ఆస్పత్రులు జ్వరపీడితులను పిండేస్తున్నాయి. రెండు, మూడు, వారం రోజుల్లో తగ్గిపోయే జ్వరాలు రోజుల తరబడి ఉంటున్నాయి. దీంతో ఒక్కో కుటుంబం రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. దోమలపై యుద్ధం చేస్తామని అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రకటిస్తే... దోమలు జనంపై దండయాత్ర చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటే తప్ప పరిస్థితి అదుపులోకి వచ్చేలా కనిపించడం లేదు..

- ○జనంపై విరుచుకపడుతున్న దోమలు
- ○జ్వరాలతో ఇల్లు..ఒళ్లు..గుల్ల..!
- ○మంచం పడుతోన్న జనం
- ○డెంగీ, మలేరియా, చికున్ గున్యాతో సతమతం
- ○దోమలకు నెల్లూరు హనీమూన్ కేంద్రం



నగరంలోని ఓ ఆస్పత్రిలో జ్వరాలతో బిల్లులు చెల్లించే వద్ద జనం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా వ్యాపితంగా వైరల్ జ్వరాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దోమలపై యుద్ధం చేస్తామని చెప్పిన అధికారులు, ప్రజా ప్రతినిదులు మౌనం దాల్చుతున్నారు. దోమలు తిరిగి జనంపై దండయాత్ర చేస్తున్నాయి. సాధారణంగా వర్షకాలంలో అక్టోబర్, నవంబర్ సమయంలో దోమలు పుట్టుక ప్రారంభమై, ఆ మాసాల్లో జ్వరాలు సీజనల్‌గా వచ్చేవి. అధికారులు కొంత దోమల నివారణ చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు పరిస్థితులు రాను రాను మారిపోతున్నాయి. ఏడాదంతా దోమలు, జ్వరాలు, రోగాలతో జనం సతమతమవుతున్నారు. నెల్లూరు నగరంలో మురుగుకాలువల్లో చెత్త విపరీతంగా పేరుకుపోయింది. ప్లాస్టిక్ వాడకం అధికం కావడంతో పెద్ద పెద్ద డ్రెయినేజీ కాలువుల ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయాయి.. నగరంలో సైడ్ కాలువల నిర్మాణం చేయకుండా 2015లో టిడిపి ప్రభుత్వం సిమెంట్ రోడ్ల నిర్మాణం చేసింది. అనేక ప్రాంతాల్లో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో సైడ్‌కాలువలు లేకుండా ఎక్కడ మురుగు అక్కడే ఉంటుంది. ఇది దోమల ఉత్పత్తికి కేంద్రాలుగా మారుతున్నాయి. దోమలు పుట్టకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సాయంత్రం పాగింగ్ చేయడం, కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయడం, గుంటల్లో గంబూజియా చేప పిల్లలను వదలడం, చెత్త, చెదారాలు తొలగించడం చేయాల్సి ఉంటుంది. రోజువారి చెత్త తొలగిస్తున్నా, పాగింగ్, ఆయిల్ బాల్స్, వంటివి సరిగా జరగలేదు. నెల్లూరు కార్పొరేషన్ పరిదితో పాటు, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకుంది. పంచాయతీల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. అందుకు నిధుల కేటాయింపు లేదు. నగరంలో కాలువల్లో చెత్తా చెదారాలు తీయడానికి ఏర్పాట్లు లేవు. దీంతో దోమలకు నెల్లూరు నగరం హనీమూన్ కేంద్రంగా మారింది. ప్రజలు ప్రధానంగా డెంగీ, చికున్ గున్యా, మలేరియా జ్వరాల బారిన పడుతున్నారు..

జ్వరాలతో ఇల్లు..ఒళ్లు..గుల్ల..!

జ్వరంతో జనాలు ఇల్లు,. ఒళ్లు. గుల్ల అవుతున్నాయి. మూడు, నెలలుగా జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున జ్వరాలు కనిపిస్తున్నాయి. నగరంలోని పొగతోటలోని ప్రధాన ఆస్పత్రులు రోజూ జ్వర బాధితులతో నిండిపోతున్నాయి. ఒపిలో 70 శాతం మంది జ్వరంతో బాధపడుతున్నవారే కనిపి స్తున్నారు. ఏ మాత్రమూ తగ్గుముఖం పట్టడం లేదు. ప్రధానంగా చికున్ గున్యా లక్షణాలతో వస్తున్నవారు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. కాళ్ల, కీళ్ల నొప్పులు, తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారు. డెంగీ మరో ప్రధాన జ్వరంగా కనిపిస్తోంది. పరీక్షలు, మందులు, ఆస్పత్రుల్లో జాయిన్ కావడంతో, ఇతర ఖర్చులకు భారీగా నగదు ఖర్చుచేస్తున్నారు. కొన్ని ప్రయివేటు ఆస్పత్రులు రకరకలా పరీక్షలతో రోగులను పీడిస్తున్నారు. ఒక కుటుంబంలో ఒకరికి వస్తే, ఇద్దరు, ముగ్గురు జ్వరపీడితులుగా మారు తున్నా రు. రోజుల తరబడి కుటుంబాలకు కుటుంబాలు మంచం పడుతున్నాయి. దీంతో ఒక్కో కుటుంబంపై రూ.25 నుంచి రూ.50 వేల వరకు ఖర్చు పడు తోంది. సాధారణ, మధ్య తరగతి జనాలకు పనుల్లేక, చేయడానికి ఓపిక లేక, బయట వడ్డీలకు డబ్బులు తెచ్చు కుంటున్నారు. ప్రభుత్వం దోమలపై యుద్ధం ప్రకటించింది. అందుకు సంబందించిన యుద్ధ సామగ్రి ఏమీ ఉపయోగించడం లేదు. కేవలం మాటలే కోటలు దాటుతున్నాయి. నగరంలోని అన్ని ప్రాంతాలు దోమలకు కేంద్రాలుగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇందుకు భిన్నంగా ఏమీ కనిపించడం లేదు. కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, కందుకూరు, ఉదయగిరి, తోపాటు అన్ని కేంద్రాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. ఎక్కడా పది నిమిషాలు బయట నిలు చుకోడానికి జనం భయపడి పోతున్నారు. దోమల పై ఉద్యమం మాటలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి.

ప్రభుత్వం.. ప్రజలు బాధ్యతగా ఉండాలి..

డాక్టర్ ఎంవి రమణయ్య ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు



జ్వరాలతో పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. ఒకప్పుడు పరిస్థితులకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ఒక సీజన్‌లో మాత్రమే దోమలు కనిపించేవి. ఇప్పుడు అప్పుడు, ఇప్పుడు తేడా లేదు. ఎప్పుడైనా దాడిచేస్తున్నాయి. దోమ తెరలు ఉపయోగించడం, దోమల నివారణకు మందులు వాడడం, ఇళ్ల వద్ద మురుగునీరు నిల్వలు ఉండకుండా చూడడం, పరిశుభ్రతను పాటించడం, ప్రజల చేతుల్లోనే ఉంది. వీటిని అందరూ అనుసరించాలి. ప్రభు త్వాలు దోమలు పుట్టకుండా ఏం చేయాలో అన్ని చేయాలి., ఇది ఒక ఉద్యమంలా చేపడితేనే ఫలి తాలు ఉంటాయి.మాటలు చెబితే దోమలు తగ్గవు., అందరు బాధ్యతగా వ్యవహరించి దోమలు కట్టడి చేయాలి.



సిఎం పర్యటనకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కందుకూరు : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ ఆంధ్రప్రదేశ్ కార్యాక్రమములో భాగముగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 15న కందుకూరు పట్టణానికి వస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఈ కార్యక్రమానికి సంబంధించి జరుగు తున్న ఏర్పాట్లను గుంటూరు పురపాలక శాఖ ప్రాంతీయ సంచాలకులు ఎన్ హరిక్రిష్ణ శనివారం పట్టణానికి విచ్చేసి పలు ఏర్పాట్లను పరిశీలించారు. మునిఫల్ కమీషనర్ కె అనూష ఉన్నారు.

నేడు ఇన్‌ఛార్జి మంత్రి రాక

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరుకు చేరుకుని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పలు అభివద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆయనతోపాటు పలువురు మంత్రులు పాల్గొంటారు.



పొగాకు బ్యారన్ దగ్ధం

రూ. 8 లక్షలు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మండలంలోని కాకర్లవారిపాలెంలో నల్లబోతుల బ్రహ్మయ్య అనే రైతుకు చెందిన పొగాకు బ్యారన్ శనివారం దగ్ధమై సుమారు రూ. 8 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధిత రైతు తెలిపారు. బ్యారన్ క్యూరింగ్ సమయంలో పొగాకు క్రలు జారి గొట్టాలపై పడడంతో మంటలు వ్యాపించి దగ్ధమ య్యాయి. బ్యారన్‌లో 1200 పొగాకు క్రలు ఉన్నట్లు తెలిపారు. బ్యారన్ దగ్ధమవ్వడంతో బాధిత రైతు లబోదిబోమంటున్నాడు. బోర్డు అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు బ్రహ్మయ్య కోరుతున్నారు.

ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగే ప్రమాదం

ఎస్ఎఫ్ఐ ఆందోళన



వెన్న నరేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు రకాల పాఠశాలల వ్యవస్థ ద్వారా ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగే ప్రమాదం ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్న నరేంద్ర ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం జి.ఓ: 117 ద్వారా ప్రాథమిక పాఠశాలలను రెండు ముక్కలుగా విభజించడం వల్ల 12,247 పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారా యన్నారు. జి.ఒ రద్దు చేయడం మంచి పరిణా మమేనని, అయితే దాని స్థానంలో తీసుకున్న నూతన ఉత్తర్వులు ఆందోళన కలిగిస్తున్నా యన్నారు. పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన మెమోలో విద్యార్థులు ప్రకాశవంతమైన భవిష్యత్తుతో గ్లోబల్ పౌరులు కావాలని లక్ష్యం నిర్ధేశించారని తెలిపారు. ఆదర్శ పాఠశాలలు ఆదర్శవంతంగా తయారవుతాయో లేదో కాని, బేసిక్ పాఠశాలలు కుప్పకూలిపోతాయని ఆందోళన వ్యక్తం చేసారు.మోడల్ ప్రైమరీ స్కూల్ ద్వారా భవిష్యత్తులో 20 వేల పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారనున్నా యని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలలలో 6, 7, 8 తరగతుల్లో 30 మంది కంటే తక్కువ ఉన్న విద్యార్థులను హైస్కూల్లో చేరుస్తారు. దీంతో ప్రాథమికోన్నత పాఠశాలలు రద్దు చేయబడుతున్నాయన్నారు. ఇది విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని వారు భావిస్తున్నారు. ఈ మెమోలో మాతభాష మాధ్యమం ప్రస్తావన లేదని, రెండు మాధ్యమాలు సమాంతరంగా ఉండాలని అలోచనను మరిచారని వారు విమర్శించారు. విద్యార్థి-టీచర్ నిష్పత్తిని సెక్షన్ల ఆధారంగా కాకుండా, విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు.

జాకీర్ హుస్సేన్‌కు ఘన నివాళి



జాకీర్ హుస్సేన్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు :రాజకీయ పార్టీలకతీతంగా నాయకులు భారత రాజ్యాంగ స్ఫూర్తిని, లౌకిక వాదాన్ని కాపా డుకుంటూ స్వాతంత్ర సమర యోధుల ప్రాణత్యాగాలను స్ఫూర్తిగా తీసుకోని ప్రజా రంజక పాలన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శనివారం స్వాతంత్ర్య సమరయోధులు, భారత రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ 138వ జయంతిని పురస్కరించుకోని నగర నియోజకవర్గం 53వ డివిజన్ వెంకటేశ్వరపురం సెంటర్లో గల డాక్టర్ జాకీర్ హుస్సేన్ విగ్రహానికి సిపిఎం నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. సిపిఎం స్థానిక నాయకులు, కార్యకర్తలు వున్నారు.

ఆదర్శప్రాయుడు జాకీర్ హుస్సేన్ : ఆవాజ్

నేటి తరం నాయకులు జాకీర్ హుస్సేన్‌ని ఆదర్శంగా తీసుకోవాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. నగరంలోని వెంకటేశ్వరపురం వద్ద ఉన్న జాకీర్ హుస్సేన్ విగ్రహానికి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, సయ్యద్ రవూఫ్, నగర కార్యదర్శి షేక్ రియాజ్ నగర కమిటీ సభ్యులు ఉస్మాన్, అమాన్, దస్తగిరి, మాహ బుబ్ బాషా తదితరులు పాల్గొన్నారు

'మాలకొండ'లో భక్తుల సందడి

వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయానికి వివిధ రూపాల్లో రూ.8,28,253 ఆదాయ లభించినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కెవి సాగరబాబు తెలిపారు. ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

'క్యాట్ ' కోర్సుపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : ఫైనాన్స్ రంగంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి క్యాట్ కోర్సు ఎంతగానో దోహదపడుతుందని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ డైరెక్టర్, ఐసిఎల్ఎస్ గౌరవ అతిథి లక్ష్మీ ప్రసాద్ అన్నారు. శనివారం నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, కమిటీ ఫర్ అకౌంటింగ్ టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో, నెల్లూరు చాప్టర్‌తో కలిసి, 2వ జాతీయ క్యాట్ స్టూడెంట్స్ కన్వెన్షన్ కార్యక్రమం నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ నేటి ఆర్థిక వాతావరణంలో కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్ల కీలక పాత్ర,ఫైనాన్స్, అకౌంటింగ్ రంగంలో బలమైన వత్తిని నిర్మించాలని ఆకాంక్షించే విద్యార్థులకు నిరంతర వత్తిపరమైన అభివద్ధి యొక్క ప్రాముఖ్యత గురించి వారు చర్చించారు. సిఎంఎ బి.భూతిభూషణ్‌నాయక్, ఇన్స్టిట్యూట్ ప్రెసిడెంట్, సిఎంఎ, టిసిపి శ్రీనివాస ప్రసాద్, ఇన్స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్, సిఎంఎ రాజేంద్ర సింగ్ భాటి ఇన్స్టిట్యూట్ యొక్క ఇతర కౌన్సిల్ సభ్యులు విజ్. సిఎంఎ చిత్తరంజన్ చటోపాధ్యాయ, సిఎంఎ డాక్టర్ కె సిఎవిఎస్ఎన్ మూర్తి, సిఎంఎ వినయరంజన్ పి., సిఎంఎ సురేష్ రాచప్ప గుంజల్లి ప్రసంగించారు. వ్యాస రచన పోటీ, క్విజ్ పోటీ, సాంస్కతిక కార్యక్రమం మరియు ప్రేరణాత్మక సెషన్‌తో సహా వివిధ ఆకర్షణీయమైన కార్యకలాపాలు నిర్వహించారు..

విద్యార్థులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది నగరంలోని ఓవెల్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు ట్విలైట్ పీస్టా పేరుతో ఆటల పోటీలు స్కూల్ యాజమాన్యం నిర్వహించింది. ఈ పోటీల్లోభాగంగా పురుషులకు వాలీబాల్, షాట్‌పుట్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్, టగ్ ఆఫ్‌వార్ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, టగ్‌ఆప్ వార్,జస్ట్ ఏ మినిట్, రంగోలి పుడ్‌కోర్టు, నెయిల్ ఆర్ట్, మెహందీ, ఫన్‌గేమ్స్, త్రోబాల్ వంటి క్రీడలు నిర్వహించారు. ఈ పోటీలల్లో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓ వెల్ విద్యా సంస్థల డైరెక్టర్ ఆర్ వేణు, సిఈఓ ప్రమీల వేణు, జిఎం మహదేవయ్య, ఈడి బాలు, డిజిఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఎస్‌కె రఫీ, రమణయ్యనాయుడు, మీనాక్షి .శర్వణన్ ఏజిఎం కిషోర్ ఉన్నారు.

నేడు ఎంఎల్ఎ పర్యటన వివరాలు..

ప్రజాశక్తి-కందుకూరు

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం కార్యక్రమాల వివరాలను ఎంయల్ఎ కార్యాలయం శనివారం వెల్లడించింది. ఉదయం 9.00 గంటలకు వలేటివారిపాలెం మండలం కలవల్ల వద్ద కలవళ్ల నుంచి వి.ఆర్.కోట గ్రామం వరకు రూ. 2.00 కోట్ల నిధులతో నిర్మించే బి.టి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 10.00 గంటల కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలోని సచివాలయం వద్ద కెజిటి రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకు రూ. 70.00 లక్షలతో నిర్మించే బి.టి రోడ్డు , సైడ్ కాలువల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. 11.00 గంటలకు ఉలవపాడు మండలంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ప్రాంతంలో లైన్ వర్క్ ఉన్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 09:30 గంటల నుంచి సాయంత్రం 04:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు టౌన్ అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు. బందావనం, మాయ బజార్ , రిజిస్టర్ ఆఫీస్ ప్రాంత వినియోగ దారులు విద్యుత్ శాఖ వారికి సహకరించాలని అయన కోరారు.

మామిడి పూతకు 'టిప్స్' తెగులు



పూతకు తెగులు పట్టిన దృశ్యం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులో ఆశాజనకంగా పూతల పూసిన మామిడి తోటలపై విపరీతంగా మంచు కురుస్తుండటంతో మామిడి పూత నిలువునా మాడి రాలిపోతుంది. మామిడి పూతకు సోకిన ట్రిప్స్ చెదలు నివారణ కోసం పూతని సంరక్షించుకునేందుకు రైతులు, కౌలు రైతులు శ్రమిస్తున్నారు.ట్రిప్స్ తెగుళ్ల నివారణ కోసం రకరకాల మందులు పిచికారి చేస్తున్నారు.

ఆందోళనలో రైతులు

ఎకరానికి 25 వేల నుంచి 30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. అయినా ఆ తెగులు అదుపులోకి రాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం సీజన్‌లో ఈ ఏడాది ఆశాజనకంగా వర్షాలు పడడంతో మామిడి తోటలు బాగా పుంజుకుని తొలుత మందకొండిగా పూసిన మామిడి పూతలు జనవరిలో మెండుగా పూశాయి. పూత దశ సమయంలో ఈ తెగులు సోకి మామిడి పూత మాడి రాలిపోతుంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లూరు మండలంలో సుమారు 16 వేల ఎకరాల్లో మామిడి సాగు అవుతోంది. బంగినపల్లి, బెంగళూరు చెరుకు రసాలు సాగులో ఉన్నట్లు కౌలు రైతులు కాపులూరి బసవయ్య వెయ్యల బ్రహ్మయ్య బుడగయ్య తెలిపారు ఈ తెగుల్ల నివారణకు ఉద్యానవన శాఖ అధికారులు ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని తెలిపారు. మామిడి పూతను కాపాడ ుకునేందుకు.. తెగుళ్ల నివారణ కోసం ఉద్యానవన శాఖాధికారులు రంగంలోకి దిగి రైతులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



ప్రజాశక్తి-కందుకూరు :

కందుకూరు పట్టణం లోని శ్రీ నాగార్జున ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్‌లో శనివారం ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ పండగ వాతావరణం లో జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలు యాజమాన్యం తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఫుడ్ ఫెస్టివలకు ముఖ్య అతిథులుగా హాజరైన విజ్ఞాన విహార్ స్కూల్ కరస్పాండెంట్ ఘట్టమనేని హరిబాబు, చైతన్య స్కూల్ కరస్పాండెంట్ సాయిబాబా , సెయింట్ పీటర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ షీబా హాజరయ్యి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిం చారు. నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ షాలిని రెడ్డి మాట్లాడుతూ చదువులతో పాటు విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కొరకు ఫుడ్ ఫెస్టివల్ లాంటి పండగలను నిర్వహిస్తున్నా మని దీనివల్ల విద్యార్థులకు ఆహారం విలువ అర్థమవుతుందని ఆహారం తయారు చేయుట వలన నైపుణ్యం పెరుగుతుందని అన్నారు. ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించుటకు సహకరిం చిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ప్రధానో పాధ్యాయులు డి.బాల బ్రహ్మం, మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు, ముప్పవరపు. అనుపమ, సునీల్, అరుణ,శ్రీదేవి, సౌజన్య, రమాదేవి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు 48 దరఖాస్తులు..

ప్రజాశక్తి -కందుకూరు

రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు నూతనంగా కేటాయించిన మద్యం దుకాణాల కోసం కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా 4 షాపులకు సంబంధించి 48 దరఖాస్తులు వచ్చినట్లు కందుకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తల వెంకట్రావు తెలిపారు. శనివారం దరఖాస్తులు సమర్పించేందుకు చివరి తేదీ కావడంతో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం దరఖాస్తుదారులతో కోలాహాలంగా మారింది. పట్టణం షాపుకు సంబంధించి 19 దరఖాస్తులు, రూరల్ మండలానికి సంబంధించి 7, లింగసముద్రం మండలానికి 12, గుడ్లూరు మండలానికి 10 దరఖాస్తులు వచ్చాయన్నారు. మరో రెండు దరఖాస్తులు డిడి రూపంలో ఉన్నాయని, వీటికి రాత్రి 12 గంటల వరకు సమయం ఉందన్నారు. ఈనెల 10వ తేదీన ఉదయం 10గంటల నుండి నెల్లూరు సిటీ పరిధిలోని జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో లాటరీ ప్రక్రియ జరుగుతుందన్నారు.



ఎక్సైజ్ సిఐ వెంకట్రావు

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో మిరియం అంజయ్య, మహాలక్ష్మి దంపతుల కుమారుడు వెంకటరమణ, లక్ష్మీ మనిషా వివాహానికి హాజరై ఎంయల్ఎ ఇంటూరి హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఉలవపాడు మండలం, ఆత్మకూరు గ్రామానికి చెందిన అమరనేని వెంకటాద్రి నాయుడు కుమార్తె లోక పావని, విక్రమ్ చౌదరి వివాహం అలవారి కళ్యాణ మండపంలో జరిగింది.ఉలవపాడు మండలం, కరేడుకు చెందిన టిడిపి నాయకుడు పొలుబోయిన శ్రీనివాసులు కుమారుడు గౌతమ్, భవాని వివాహ కరేడు గ్రామంలో జరగా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, అమరనేని రాములు, కోటంగారి బాలమురళి ఉన్నారు.

ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానానికి ఎదగాలని కలలు కనాలని వాటి సాకారానికి కషి చేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని చుండి ఎపి మోడల్ స్కూల్ 12వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తొలుత ఉపాధ్యాయులు విద్యార్థులు ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రేపటి కాలానికి ముందడుగు నేటి బాలలే అని, వారంతా శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేదించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యుత్ తోనే పేదరికాన్ని జయించవచ్చన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి శనివారం నో బ్యాక్ డే గా ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వరరావు వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, పార్టీ నాయకులు గొట్టిపాటి హరికష్ణ, గుత్తా మహేశ్వర రావు, కామినేని అశోక్ ఉన్నారు.



జంగిల్ క్లియరెన్స్‌కు భూమి పూజ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం 2వ రోడ్డు నిర్మాణం కోసం శనివారం ఉదయం జంగిల్ క్లియరెన్స్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనం తరం మాల్యాద్రి లక్ష్మీ నరసిం హస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనేది ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రమన్నారు. స్వామివారి కొండపైకి వెళ్లి స్వామివారిని దర్శించు కోవడానికి వచ్చే భక్తుల వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా 2వ ఘాట్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం వద్దకు ప్రతిపాదనలు పంపించాం. అందులో భాగంగా, మొదటగా జంగిల్ క్లియరెన్స్ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే రోడ్డు నిర్మాణ పనులు ప్రారం భిస్తామ న్నారు. ఆలయ ఇఒ సాగర్ బాబు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ఘట్టమనేని లక్ష్మీ నరసింహం, గుత్తా మహేశ్వరరావు, కామినేని అశోక్, కాకుమాని ఆంజనేయులు ఉన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో జరిగిన కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం జరిగింది. కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. గ్రామస్తులు,వేద పండితులు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీకోదండరామస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుంకుమ పూజ

ప్రజాశక్తి- కందుకూరు : పెద్ద బజారునంద ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి నరసింహ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.


ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్‌డిఒ పావని

ఏర్పాట్లు పూర్తి చేశాం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రులు, ముఖ్యనేతలు అందరూ రానున్న దృష్ట్యా అన్నిప్రాంతాల కార్యక్రమాలకు పూర్తిస్థాయి ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్‌డిఒ బి.పావని తెలిపారు. ఆదివారం జరగనున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్నిప్రాంతాలలో అధికారులతో కలిసి ఆర్‌డిఒ పరిశీలించారు. మంత్రుల రాకపోకలు నిర్వహించే ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లను సిఐ గంగాధర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే మిగిలిన కార్యక్రమాల పర్యవేక్షణ ఆయాశాఖల అధికారులతో మాట్లాడారు. అన్నిశాఖల అధికారుల పర్యవేక్షణలో రేపటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో సజావుగా నిర్వహిస్తామని ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ గంగాధర్, ఎస్‌ఐ జిలాని, మున్సిపల్ కమిషనర్ గంగప్రసాద్, టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, పిడిటిటి వెంకటేశ్వర్లు నాయుడు, నాగ మోహన్ రెడ్డి, తదితరులున్నారు.

ఆదర్శప్రాయుడు జాకీర్ హుస్సేన్

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని బండగాన పల్లె పంచాయతీ బిజ్జంపల్లి గ్రామంలో శనివారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారతరత్న జాకీర్ హుస్సేన్ 138వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ నాయకులు నాయబ్‌రసూల్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ జాకీర్ హుస్సేన్‌ను ఆదర్శంగా తీసుకొని గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న కీలక వ్యక్తి అని గుర్తుచేశారు. ఆయన గవర్నర్, ఉపరాష్ట్రపతిగా పనిచేసి ఎంతో సేవలను అందించి భారతదేశం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు బాలకృష్ణ, అబ్దుల్ రజాక్, ఖాజావలీ, మహిళలు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి టెండర్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఫైర్‌స్టేషన్ నిర్మాణం పూర్తికి రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ టెండర్లను ఆహ్వానించింది. ఆత్మకూరు పట్టణంలో 1983లో నిర్మించిన ఫైర్ స్టేషన్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాని పక్కనే నూతన భవన నిర్మాణానికి 2016లో టెండర్లు ఆహ్వానించారు. అప్పట్లో కాంట్రాక్ట్ దక్కించుకున్న వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంతో భవన నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. దాంతో అప్పటి నుంచి ఫైర్‌స్టేషన్ నిర్మాణం ముందుకు సాగలేదు. దాంతో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఫైనాన్స్ ద్వారా రూ.42లక్షల నిధులు విడుదల చేస్తూ ఈ టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. జిల్లాలో బుచ్చిరెడ్డిపాలెంతో పాటు ఆత్మకూరులో కూడా భవన నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించారు. 22వ తేది వరకు ఆన్‌లైన్‌లోనే టెండర్లు వేసే ప్రక్రియ కొనసాగుతుంది. టెండర్ల ప్రక్రియ తరువాత భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ఫైర్ శాఖ అధికారులు సిద్ధమయ్యారు. దాంతో ఈ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసుకుని పూర్తిస్థాయి కార్యాలయ కార్యక్రమాలు జరగనున్నాయి.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఆత్మకూరులో ఆదివారం జరిగే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల శంకుస్థాపనలకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని టిడిపి మండల కన్వీనర్ అబ్బూరి రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ తదీన ఆత్మకూరులో పెద్దఎత్తున అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, ఐదుగురు మంత్రుల పర్యటన సందర్భంగా ఎఎస్‌పేట మండలంలోని టిడిపి నాయకులు, బూత్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దొంగల ముఠా హల్‌చల్..

ప్రజాశక్తి-మర్రిపాడు



మండలం లోని చుంచులూరు పంచాయతీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దొంగలముఠా హల్ చల్ చేశారు. చుంచులూరు, రాజుపాలెం గ్రామాలలోని పొలాల్లోని పలు ట్రాన్స్‌ఫార్మర్‌లను పగలగొట్టి వాటి లోపల ఉండే విలువైన వస్తువులను దోచుకుపోయారు. దాంతో ఆయా గ్రామాలలోని రైతులు పైర్లు ఎండిపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-బిట్రగుంట



జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ టి.శ్రీనివాసులు ఆదేశాల మేరకు కావలి ప్రొవిషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మండలంలోని ఎబికండ్రిక గ్రామంలో శనివారం సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ ఎస్ఐ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బోగోలు మండలంలో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నారని సమాచారం అందడంతో ఎబికండ్రిక గ్రామంలో గోగుల శ్రీకాంత్ ఇంటిలో సోదాలు నిర్వహించగా 12, 180 ఎం.ఎల్. బ్రాందీ మద్యం బాటిళ్లు గుర్తించి నిందితుడిని అదుపులో తీసుకున్నామని తెలిపారు. బోగోలు మండలంలో అనుమతులు లేకుండా మద్యం షాపులు ఎక్కడ నిర్వహించిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం తెలిపిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని, బాధ్యత గల ప్రతి వ్యక్తి పోలీసు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : మండలంలోని అముదాలదిన్నె గిరిజన కాలనీలోని నిరుపేదలకు షేక్.ఎస్.ఎస్.ఎం.రసూల్ – సమీనా కుమార్తె, విశ్రాంత ఉప తహశీల్దార్ మొగల్.సిరాజ్ బేగ్, సల్మాల, మనుమరాలు, షేక్.రైసా మొదటి పుట్టినరోజు సందర్భంగా శనివారం దుప్పట్లు, బిరియాని, చిన్నారులకు స్వీట్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ హ్యాపీ సేవా సంస్థలో గౌరవ సలహాదారులుగా ఉంటూ సంస్థ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, ఎంతో సహాయసహకారాలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి మనుమరాలు జన్మదిన వేడుకలు పేదల సమక్షంలో కుటుంబ సమేతంగా విచ్చేసి పేదల ఆనందమే తన సంతోషమని ఇక్కడ అందరిలో జరుకోవడం ఎంతో సంతోషమని, అభినందనీయమని వారి కుటుంబ సభ్యులందరిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా, గౌరవ సలహాదారులు మొగల్.సిరాజ్, చేవూరు.ప్రభయ్య, సయ్యద్.నౌషాద్‌అలీ, లోక్‌సత్తా సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, సిరాజ్ మొగల్ కుటుంబ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

పరిశ్రమల ఏర్పాటుతో కావలి అభివృద్ధి

ప్రజాశక్తి-కావలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్

రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుతో కావలి పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. శనివారం కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. కావలి వెంగళరావు నగర్‌లోని రూ.కోటితో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంఎల్ఎ కృష్ణారెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. అనంతరం కొత్త శివాలయం నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రూ.1.60కోట్లతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పాటుతో కావలి ముఖచిత్రం పూర్తిగా మారనుందన్నారు. రామాయపట్నం పోర్టుకు అను సంధానంగా బిపిసిఎల్ రిఫైనరీ, ఇండోసోల్ సోలార్ ఎనర్జీ ప్లాంట్ వంటి అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, ఈ ప్రాంత విద్యార్థులు, నిరుద్యోగ యువత అందరూ కూడా స్కిల్ నైపుణ్యాలు మెరుగు పరుచుకుని, పోర్టు ఆధారిత పరిశ్రమల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టుకు అత్యంత దగ్గరగా ఉన్న పట్టణం కావలి అని, బయట ప్రాంతం వారు వచ్చి ఉద్యోగాలు చేసే విధంగా కాకుండా కావలి పట్టణంలోని నిరుద్యోగ యువత, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులందరూ ఐటిఐ, ఇతర వృత్తి నైపుణ్యాలు ఉన్న కోర్సులను నేర్చుకొని ఈ ప్రాంతం వారే పోర్టు ఆధారిత పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలని సూచించారు. కావలి ప్రాంతంలో స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని, ఇప్పటికే ఎంఎల్ఎ సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు అనుసంధానంగా ఈ కేంద్రం పనిచేసేలా చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. కావలి పట్టణంలో ఎంఎల్ఎ అభ్యర్థన మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని, మరీ ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలో పేదల కష్టాలు తొలగించేందుకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. కావలి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వపరంగా ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. ఎంఎల్ఎ సూచనల మేరకు కావలి పట్టణంలోని ప్రభుత్వ భూముల్లో షాపింగ్ కాంప్లెక్సుల నిర్మించేందుకు, తద్వారా వచ్చే ఆదాయాన్ని కావలి మున్సిపాలిటీ అభివృద్ధికి వినియోగించేలా కృషి చేస్తామన్నారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇతోధికంగా సహాయసహకారాలు అందిస్తున్నారని, వారి కృషి సహకారం వల్లే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, విమానాశ్రయం ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. కావలి పట్టణ అభివృద్ధికి అడిగిన వెంటనే కోటి రూపాయలు నిధులు మంజూరు చేసిన కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో పాఠశాలల నిర్మాణం, కాలువల పూడికతీత పనులు, పలు రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నట్లు వివరించారు. కావలి ప్రాంత యువత స్కిల్ ట్రైనింగ్ కోసం సొంత నిధులతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటుచేసి ఒక సంవత్సరం పాటు వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో వారికి శిక్షణ అందించి పలు పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందేలా కృషి చేస్తామన్నారు. 2008లో ఈ ఇందిరమ్మ కాలనీ ఏర్పాటు అయిందని, అప్పటి నుంచి కూడా కనీస సౌకర్యాలు లేక గత పాలకుల నిర్లక్ష్యంతో ఈ ప్రాంత ప్రజలు అనేక కష్టాలు పడ్డారని తెలిపారు. వారందరి కష్టాలను గుర్తించి నుడా నిధులతో 8వేల కుటుంబాలకు సౌకర్యవంతంగా ఉండేలా సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ కాలనీలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేం దుకు కృషి చేస్తామన్నారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, కష్టాల నుంచి ఎదిగిన వ్యక్తి ఎంఎల్ఎ కృష్ణారెడ్డి అని, అలాగే నిత్యం ప్రజలతో మమేకమయ్యే అధికారిగా యువ కలెక్టర్ ఆనంద్ ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కావలి ప్రాంతంతో తనకు 30ఏళ్ల అనుబంధం ఉందన్నారు. నుడా చైర్మన్, కావలి ప్రాంతం అభివృద్ధికి నుడా నిధులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కావలిలో ఇందిరమ్మ కాలనీలో రోడ్డు నిర్మాణానికి అవసరమైన పనులకు నుడా నిధులను మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్, ఎంఎల్ఎ, నుడా చైర్మన్లు అందజేశారు. కావలిలోని టిడ్కో గృహ సముదాయాన్ని ఎంఎల్ఎ, నుడా చైర్మన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కాలనీలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం కాలనీలోని పలు సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సుజాత, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ బ్రిజిత, పలువురు మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


రోడ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఆత్మకూరులో రోడ్‌మార్చ్

- నేడు మంత్రుల పర్యటనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో ఆదివారం జరుగను న్న మంత్రుల పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండడంతో కార్యక్రమాల ప్రాంతాల్లో నిఘా కోసం స్పెషల్‌ఫోర్స్‌తో పట్టణంలో రోడ్‌మార్చ్ నిర్వహించారు. ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలానీ ఈ స్పెషల్‌ఫోర్స్ పోలీసులతో కలిసి ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. స్పెషల్ పోలీస్ ఫోర్స్ ప్రత్యేక ఆధ్వర్యంలో పట్టణంలో నిఘా పర్యవేక్షణ చేయనున్నారు. ఆదివారం జరిగే ఐదుగురు మంత్రులు పర్యటన కార్యక్రమానికి ఎటువంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సిఐ గంగాధర్ తెలిపారు. ఐదుగురు మంత్రులు, ఎంపి, ఇతర విభాగాలకు చెందిన మొత్తం 15 మంది ముఖ్యమైన వ్యక్తులు ఆదివారం కార్యక్రమాల్లో పాల్గొనుండడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పట్టణం పూర్తిగా పోలీసు ఆధీనంలో తీసుకొని ప్రత్యేక నిఘా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. మంత్రుల కార్యక్రమాలు పూర్తయినంత వరకు పట్టణంలో రాకపోకలపై ఆంక్షలు విధించినట్లు తెలిపారు. ఆర్‌టిసి డిపో నుండి పట్టణంలోకి ఎటువంటి వాహనాలను అనుమతి లేదని, అలాగే చెరువు ప్రాంతం నుండి సోమశిల, చేజర్ల వైపు ఉండి పట్టణంలోకి వచ్చే వాహనాలు టెక్కే ప్రాంతం మీదుగా పట్టణంలోకి వెళ్లాలని తెలిపారు. పట్టణ ప్రజలు రేపటి కార్యక్రమానికి సహకరించాలని కోరారు.


గ్రావెల్ తరలిస్తున్న అక్రమార్కులు

గ్రావెల్ అక్రమ తరలింపు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని ఆవుల బీడు సమీపంలో కొంతమంది అక్రమార్కులు మట్టిని ప్రకాశం జిల్లా పామూరు ప్లాట్‌లకు తరలిస్తున్నారు. శనివారం సాయంత్రం పశు పెంపకదారుడు అటుగా వెళుతుండగా మట్టి తవ్వకాలను గమనించిన ఆ వ్యక్తి గ్రామస్తులకు సమాచారం అందించాడు. కొంతమంది గ్రామస్తులు అక్కడికి చేరుకొని మట్టి తవ్వకాలను అడ్డుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఒక ట్రాక్టర్, ఒక జెసిబిని పోలీసులకు తరలించారు. సెలవు దినాలలో అక్రమార్కులు పెట్రేగి పోతున్నారు.



మాట్లాడుతున్న జెవివి నాయకులు

గుండెపోటుకు అత్యవసర వైద్యం

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సేవలో భాగంగా గుండెపోటుకు అత్యవసర వైద్యం అందిస్తున్నట్లు జెవివి నాయకులు షేక్.దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ మెట్టప్రాంతం ప్రజలకు గుండెపోటు అవసరమైన వైద్యం అందక అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసాయని పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గుండెపోటు సంభవించినప్పుడు రూ.45వేలు విలువ కలిగిన ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉన్నాయని ఈ విషయాన్ని మెట్టప్రాంత ప్రజలు గమనించి గుండెపోటు వచ్చినప్పుడు సుదూర ప్రాంతాలకు వెళ్తూ ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సొంతూరు అభివృద్ధికి ఎంఎల్ఎ దృష్టి

ప్రజాశక్తి వరికుంటపాడు


ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలుకుతున్న నాయకులు

సొంత గ్రామమైన ఎర్రంరెడ్డిపల్లె అభివృద్ధిపై ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశానికి వచ్చిన ఆయన మండల టిడిపి అధ్యక్షులు మాజీ ఎఎంసి చైర్మన్ చంద్రా మధుసూదన్‌తో ప్రకాశం జిల్లా పామూరు మండలంలో ఆయన నివాసంలో ప్రత్యేక సమావేశమయ్యారు. మండలంలోని పార్టీ పరిస్థితులు చేయాల్సిన అభివృద్ధి పనులు నూతన ప్రతిపాదనలు తదితర అంశాల గురించి అడిగి తెలుసుకుని చర్చించారు. అనంతరం తన స్వగ్రామమైన ఎర్రంరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి అక్కడ ఆయన చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి ఒప్పించుకుని గ్రామంలోని ప్రతి వీధికి సుమారు రూ.32లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టేలా చేశారు. తన సొంత గ్రామంపై శాసనసభ్యులు చూపే శ్రద్ధకు గ్రామస్తులు సైతం శభాష్ అంటున్నారు. ఉన్న ఊరు కన్నతల్లి అనే సామెతకు నిజమైన అర్థాన్ని కల్పిస్తున్న శాసనసభ్యుల చొరవకు మండల ప్రజల ప్రశంసిస్తున్నారు. విజయవంతంగా ముగిసిన ఆత్మీయ సమావేశంలో జెడ్‌పిటిసి నాగేంద్ర, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వైస్ ఎంపిపి మధు, టిడిపి నాయకులు చంద్ర వెంకయ్య నాయుడు, చంద్ర ప్రభాకర్ నాయుడు, నాదెళ్ల రాజా, పోక మహేష్, పోద మాధవ, గుర్రం గోపి, పేరం సుధాకర్ రెడ్డి, సంధిరెడ్డి సురేంద్ర, తెల్లగొర్ల వెంకటయ్య, గంగవరపు పుల్లయ్య, శివరామయ్య, జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, సంధిరెడ్డి వెంకట్రెడ్డి, ఎర్రగటి మాలకొండ రెడ్డి, పందిటి శ్రీనివాసులు, పీరయ్య, మానం కొండలరావు యాదవ్, తాతపూడి లాబాన్, నందిపాటి ఆరోణ్, సుకుమార్, నూనె ప్రసాద్, లోకసాని రవి, మాదినేని వెంగళరావు, జానీభాయ్, పోతల రవి, తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలి

- సిపిఎం, సీతారాంసాగర్ సాధన కమిటీ సభ్యులు ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి



ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

శాశ్వత కరువు నివారణ చర్యలో భాగంగా సీతారామసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని సిపిఎం, సీతారాంసాగర్ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ లింగంలేనిపల్లె గ్రామస్తులు రైతులతో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, సీతారాంసాగర్ సాధన సమితి నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టి వారు మాట్లాడారు. శాశ్వత నివారణ చర్యలో భాగంగా సీతారాంసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణాలు పూర్తితో ఈ ప్రాంత అభివృద్ధి అవి ఒక్కటే ఏకైక మార్గమని ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు పుష్కలంగా అందుతాయని, దాంతో వలసలు నివారణ జరుగుతుందని ముఖ్యంగా యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన మెట్టప్రాంత తీరు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.394కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నదని ఎద్దేవా చేశారు. సీతారాంసాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తి కావాలంటే రూ.7వేల కోట్లు అవసరం అవుతుందని ఈ నిర్మాణాలపై ఇప్పటికైనా ఎంఎల్ఎ, మంత్రులు స్పందించి జరిగే బడ్జెట్ సమావేశంలో రూ.7వేల కోట్లను మంజూరు చేసేలా కృషి చేయాలన్నారు. అప్పుడే మెట్టప్రాంత శాశ్వత నివారణ చర్యలో భాగంగా వలసలు నివారణ ఉపాధిని పెంపొందించని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి కాకు విజయ, రైతులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

మద్యం షాపును మార్చాలి : సిపిఎం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండల కేంద్రమైన ఎఎస్‌పేటలో బ్రాందీ షాప్‌ను వేరేచోటకు మార్చాలని సిపిఎం మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ మీడియా ముఖంగా వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన ఎఎస్‌పేటలో బస్టాండ్‌కు దగ్గరలో బ్రాందీ షాపు, దర్గాకు దగ్గరలో ఉండడం వల్ల, ఇటు దర్గాకు వచ్చే భక్తులకు, గ్రామస్తులకు బస్సు ఎక్కే సమయంలో, ఆ ప్రదేశంలో మద్యం మత్తులో యువకులు చేసే అల్లర్లతో అక్కడ ఉండే మహిళలు సైతం తీవ్ర అసౌకర్యానికి వెళుతున్నారని, అంతేకాకుండా ఇటీవల మద్యం మత్తులో యువకులు దర్గా ప్రదేశాలలో వీరంగం చేసే దృశ్యాలు ఇటీవల ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. కావున నాయకులు, ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గుర్తించి, ఈ గ్రామానికి దూరంలో షాపును ఏర్పాటు చేసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఈ బ్రాందీ షాపును దూరంగా ఏర్పాటు చేయని జిల్లా కలెక్టరేట్ కైనా వెళతామని తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఎం మాజీ కార్యదర్శి సయ్యద్ అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, కాజా రహమతుల్లా, సలాం, దిలియాజ్ కోరుకుంటున్నారు.

కలెక్టర్‌తో ఎంఎల్ఎ సెల్ఫీ..

ప్రజాశక్తి-కావలి



జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్‌తో కలిసి కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి "ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్" వద్ద శనివారం సెల్ఫీ దిగారు. పట్టణంలో పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన కలెక్టర్ ఆనంద్ కావలిలో ఉన్న" ఐ లవ్ కావలి సెల్ఫీ" పాయింట్‌ను వంద అడుగుల జాతీయ జెండాను కలెక్టర్ సందర్శించారు. సుందరంగా ఐకాన్ సెంటర్ ఏర్పాటు చేసిన ఎంఎల్ఎను కలెక్టర్ ఆనంద్ అభినందించారు.

ఎరుపెక్కిన నెల్లూరు నగర పురవీధులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో మూడు రోజుల పాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల నేపథ్యంలో చివరి రోజు 3వ తేదీ సోమవారం నగరంలో నిర్వహించిన మహాప్రదర్శనతో పురవీధులు ఎరుపెక్కి విజయవంతంగా ముగిసింది. సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కాకిరంగు టోపి, ఎర్రటి దుస్తులు ధరించి, ఎర్రని జెండాలను చేతపట్టుకోని నగర పురవీధుల్లో గుండా సాగిన వాలంటీర్ల కవాతు, వివిద కళారూపాల ప్రదర్శన, రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి తరలి వచ్చారు. మహిళలు, పురుషులు పోటీపడి మరీ ఎర్రజెండా చేతపట్టుకొని మహాప్రదర్శనలో ఆరంభం నుంచి చివరి వరకు సాగింది. నగర వీధులన్నీ ఎరుపెక్కాయి. కమ్యూనిస్టులు బలహీన పడ్డారన్న వారు సైతం.. ఈ మహాప్రదర్శనకు తరలివచ్చిన జనాలను చూపి ఆశ్చర్యానికి గురికావడమే కాకుండా ఆలోచింపజేసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ మహాసభలకు 500మంది ప్రతినిధి వర్గం హాజరు కావడం విశేషం. ఈ మహాసభలకు వయస్సుతో నిమిత్తం లేకుండా 80యేళ్లకు పైబడిన వారు సైతం హాజరై ప్రజలను ఆలోచింపజేశాయి. ఆత్మకూరు పట్టణంలో 9వ తేదీన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అంతా ఆయాఏర్పాట్లు చేయడంలో తలమునకలైపోయింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోటారు సైకిళ్లను దొంగతనం చేసి పోలీసుల కళ్లు కప్పి తప్పించుకోని తిరుగుతున్న నలుగురు నిందితులను కొడవలూరు, పద్మనాభసత్రం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసు విచారణలో నిందితులు నేరచరిత్ర కలిగిన వారే అని, వారి వద్ద రూ.30లక్షల విలువ చేసే పలు కంపెనీలకు చెందిన 56 మోటారు సైకిళ్లు ఉన్నట్లు గుర్తించి కోర్టుకు అప్పగించారు. రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల స్థాపనకు భూములు పరిశీలించిన రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య శాఖల కార్యదర్శి ఎన్.యువరాజ్ జిల్లాలోని రామాయపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లోని భూములను కలెక్టర్ ఆనంద్‌తో కలసి పరిశీలించారు. అంగన్‌వాడీలను గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, అదే తీర్పులో 7వ పే కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలని, దానికి బడ్జెట్లో పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి అమలు చేయించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాడ్యుటీ వడ్డీతో సహా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి నెల్లూరు జిల్లా అంగన్‌వాడీలు ఉత్తరాలు రాసి స్పీడ్‌పోస్టు చేశారు.


సన్మానిస్తున్న దృశ్యం

గురువుకు సన్మానం..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
ప్రవాస భారతీయుడు తన గురువును ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే... మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన కాపులూరు విజయ మోహన్ రెడ్డి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. తనకు బాల్యంలో విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు పమిడిపాటి పద్మనాభరావు, సత్యవతమ్మ దంపతులను సన్మానించడానికి సంకల్పించారు. ఈ నేపథ్యంలో తన మిత్రుడు చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయులు వి.మోహన్ కుమార్‌ను సంప్రదించి శనివారం నెల్లూరులోని ఉపాధ్యాయుని స్వగృహంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమోహన్ రెడ్డి తల్లి లీలావతమ్మ కుమారుడు రాజగోపాల్ రెడ్డి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ సాయి ప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు వి. ఫణికుమార్, జి పద్మజ, ఎం ఉమాసుందరి బంధుమిత్రులు ఉపాధ్యాయుని సన్మాన కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సందేశం అందజేశారు.




వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు
సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ బాలికల వసతి గృహ సముదాయంలో శనివారం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఆరోగ్య సిబ్బందితో వైద్య పరీక్షలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. బయట షాపులో విక్రయించే తినుబండారాల జోలికి వెళ్లకుండా చూడాలన్నారు. అదేవిధంగా సంక్షేమాధికారులు వారి వారి వసతి గహ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ, జ్యోతిరాణి, లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-సంగం: సంగంలో నకిలీ బంగారం కుదువ పెట్టి రూ.1,20,000 నగదు తీసుకెళ్లిన చీటింగ్ కేసులో పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సంగం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శనివారం సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సంగంలోని ఆగ్మాన్ట్ ఫైనాన్స్ కంపెనీలో 6వ తేదీన ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారం కుదువ పెట్టి రూ.1,20,000 నగదు తీసుకెళ్లారని తెలిపారు. ఆగ్మాన్ట్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా నెల్లూరుకు చెందిన వెంకటేశ్వరరావు, అజయ్‌కుమార్ అనే నిందితులను సంగం ఓల్డ్ చెక్‌పోస్ట్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ తరలించామని వెల్లడించారు. నిందితుల నుండి రూ.30వేల నగదు రికవరీ చేశామన్నారు. బంగారు కుదువ వ్యాపారస్తులు ఇటువంటి వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.


గుండెపోటుకు అత్యవసర పరిస్థితిలో ఇంజక్షన్లు


మాట్లాడుతున్న డాక్టర్ వెంకటాచలపతి

ప్రజాశక్తి-కోవూరు
ప్రభుత్వ ఆస్పత్రిలో గుండెకు భరోసా కల్పించేందుకు స్టెమీ ఇంజక్షన్లు అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన స్టెమీకి సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు లక్షణాలు కనిపించి గుండె దడ. స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే మొదటి గంటలోనే తీసుకోవాల్సిన చికిత్స 108 అంబులెన్సుకు ఫోన్ చేసి వెంటనే దగ్గరలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగిని తీసుకురావాలన్నారు. మొదటి గంటలోనే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి 45 వేల రూపాయలు విలువ గల 10ప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి రోగి ప్రాణాలను ప్రాథమికంగా కాపాడేందుకు తమవంతుగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అదే 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రికి రోగిని తరలిం చడం జరుగుతుందన్నారు. గుండెపోటు ప్రబలిన వారికి మొదటి గంట మాత్రం అత్యంత కీలమమని, వెంటనే తగు చర్యలు తీసుకుని ప్రాణాలు కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా ఈ గుండెకు సంబంధించిన వ్యాధులపై ఇంజక్షన్లు, దీని నివారణకు సంబంధించి అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సేవలు లభ్యమవుతాయన్నారు. ఇటువంటి మంచి అంకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని దీనిని కోవూరు వరిసర ప్రాంత ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీకష్ణ, డాక్టర్ గంగాధర్, తదితరులు ఉన్నారు

డాక్టర్ గంగాధరంను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు
ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధరంను నేటి యువత, వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతి గౌడ్ తెలిపారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఇటీవల కృష్ణానదిలో 15 కిలోమీటర్లు ఈది పది మందిలో 8వ స్థానాన్ని సంపాదించి ఇటీవల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు పొందిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధరంను సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన విభాగంలో ఈత పోటీల్లో పాల్గొని పతకాన్ని ప్రశంసాపత్రం పొందడం శుభపరిణామం అన్నారు. ఇటువంటి వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సన్మాన గ్ర హీత డాక్టర్ గంగాధరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏదోక క్రీడల పట్ల దృష్టి సారిస్తే మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. ప్రధానంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న వైద్యులు కానీ, ఆరోగ్య సిబ్బంది. ఈత పట్ల దృష్టి సారించాలన్నారు. దీని వలన మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కూడా చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, వంశీ కృష్ణ, ప్రసంగించారు.


సన్మానిస్తున్న దృశ్యం

రియల్టర్ అక్రమణలో పారుదల కాలువ..!

-స్వాధీనం చేసుకున్న రెవెన్యూ శాఖ



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు
బరితెగించిన ఓ రియల్ ఎస్టేట్ వ్యా పారి కోట్లది రూపాయల విలువ చే సే నీటి పారుదల శాఖకు సంబధించిన పోరంబోకు భూమిని దర్జాగా ఆక్రమించాడు. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమణలోని పారుదల కాలువ భూమిని రెవెన్యూ శాఖ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే... మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధి నుంచి వేలాది ఎకరాలకు సాగునీటిని సరఫరా చేసే ఇసుక కాలువ పోరంబోకు స్థలాన్ని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా కబ్జా చేసి అందులో ప్లాట్లు వేసి కో ట్లాది రూపాయలకు అమ్మేశాడు. ఇరిగేషన్ కాలువ ఆక్రమణకు గురికావడంతో కొందరు రైతులు అటు రెవెన్యూ, ఇటు నీటి పారుదల శాఖ ల అధికారులకు ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదు మేరకు శనివారం తహశీల్దార్ కృష్ణ ప్రసాద్, ఇరిగేషన్ డిఇ అనిల్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ జేఈలు విచారణ చేపట్టారు. ఇరి గేషన్ శాఖ సర్వేయర్ ద్వారా రీ సర్వే చేపట్టడమే కాకుండా, రికార్డుల ను పరిశీలించారు. దాంతో ఇరిగేషన్ కాలువ అక్రమణకు గురైనట్లు అ ధికారులు నిర్ధారించారు. అక్రమణను తొలగించి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణ చెర నుంచి కాలువ పోరంబోకు భూ మికి విముక్తి కలిగించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

రైతులకు ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-కలిగిరి
హెరిటేజ్ డైరీ కలిగిరి వారి ఆధ్వర్యంలో దూబగుంటలో పాల కేంద్ర ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడి రైతులకు పశుపోషణపై రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. కుడుములదిన్నెపాడు రైతుకి పాము కాటు చికిత్సకు రూ.40,500/-, వెంకటరమణయ్యకు ప్రమాద బీమా రూ.29,416/- అందించారు. సుమారు 65 మంది రైతులు హాజరయ్యారు. కార్యక్రమంలో హెరిటేజ్ జిఎం నాగ అప్పారావు, ఏరియా మేనేజర్ బాషా, కలిగిరి మేనేజర్ కిరణ్, అశోక్, కృష్ణారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నాం


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ఆరోగ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు
ప్రభుత్వం ఆరోగ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరు మండలం, పాటూరు గ్రామంలో శనివారం 20 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 24 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని 8 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వైద్యులు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్లో రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర అందించేలా రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

ఎంపి వేమిరెడ్డి చొరవ

పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి చొరవతో రూ.76 లక్షల ఆర్థిక ప్యాకేజీతో పాటూరు గ్రామంలో మినీ చేనేత క్లస్టర్ సాధించడం జరిగిందన్నారు. దీని వలన గుమ్మళ్లదిబ్బ, పాటూరు, కోవూరు గ్రామంలోని నేతన్నలకు చేనేత మినీ క్లస్టర్ ద్వారా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గ పరిధిలో చేపలకు మేతగా వినియోగించే చికెన్ వేస్ట్ తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్, రెవెన్యూ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. అదే విధంగా ఎన్నికల వరకే రాజకీయాలు అని అనంతరం రాజకీయాలకు అతీతంగా అభివద్ధి చేయాలని అధికారులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత, పంచాయతీరాజ్ డీఈ మోహన్‌రావు, ఏఈలు పరమేశ్వరలింగం, మాధవయ్య, చైతన్య, గిరి, ఎంపీడీఓ శ్రీహరిరెడ్డి, తహశీల్దార్ నిర్మలానందబాబా, డాక్టర్ ఇర్ఫాన్, పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్ రెడ్డి, పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ యద్దలపూడి నాగరాజు, బాలరవి, ముసలిసుధాకర్, పెంచలయ్య, రవీంద్రరెడ్డి, వంశీధర్‌రెడ్డి, శేషయ్య, సుబ్బానాయుడు, శ్రీనివాసులు, గాదిరాజు అశోక్ కుమార్, జహంగీర్, తదితరులు ఉన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి–కావలి
స్థానిక తుపాన్ నగర్‌లోని సంయుక్త నృత్య కళానిలయంలో సంయుక్త సేవాసంస్థ సభ్యుల సహకారంతో శనివారం "ఉచిత కుట్టు శిక్షణా తరగతుల"ను కావలి రెవెన్యూ డివిజన్ అధికారి యమ్. సన్నీ వంశీకృష్ణ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి, ప్రారం భోత్సవం చేపట్టారు. అనంతరం సంయుక్త సేవాసంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం కూడా వితరణ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్‌డిఒ, గౌరవ అతిథులుగా డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ పి.శివప్రసాద్, సంస్థ గౌరవ సభ్యులు బుర్లా రఘుకుమార్ రెడ్డి, పి.ఐ. జాఫర్‌ఖాన్, ఎం.వి.ఎన్.ప్రసాదరావు, షేక్.ఖాదర్ బాషా, గంథం ప్రసన్నాంజనేయులు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి కుట్టు శిక్షణా ట్రైనర్ ఆయేషా, సంయుక్త నృత్య కళానిలయం నాట్యగురువు గంగపట్నం లిఖిత, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కుట్టు శిక్షణ నేర్చుకునేందుకు వచ్చిన మహిళలు, సంయుక్త సేవాసంస్థ ద్వారా చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ఆర్.డి.ఒ. ఎం.వంశీక్రిష్ణ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు. సంయుక్త సేవాసంస్థకు ఎప్పుడు అవసరమైనా తన